# పేదోడి ఇంటి నిర్మాణానికి నీటి, కరెంట్ కష్టాలు









### సేవ్ కొత్తగూడెం సేవ్ కార్పొరేషన్ కన్వీనర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి: జలాల్



కొత్తగూడెం పట్టణంలోని పాత కొత్తగూడెం ప్రాంతంలో నూతన కాలనీ వెన్నెల నగర్ 75 గజాల ప్రభుత్వ స్థల లబ్ధిదారులకు నీళ్ల కరెంట్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు దాదాపు 150 ఇండ్లు నిర్మాణం జరుగుతా ఉన్నాయి. నీళ్ల కొనుగోలు చేయాలంటే వేల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఇప్పటికే మూడు బోర్లు వేసినప్పటికీ కరెంటు కలెక్షన్ లేక నిరుపయోగంగా ఉన్నాయి. అనేకసార్లు ఆందోళన కార్యక్రమాలు చేయడం కూడా జరిగింది. నూతన మేయర్ ను కూడా కలవడం జరిగింది. అధికారులకు విన్నవించడం జరిగింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు అక్కడ కరెంటు సమస్య నీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.



- పాత కొత్తగూడెంలో శిథిలావస్థకు చేరుకున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా పాత కొత్తగూడెం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలు
- పెదోడి సొంతింటి కల... కలగానే మిగిలేనా...
- కొత్తగూడెం ఎమ్మెల్యే దృష్టి సారించి పరిష్కార మార్గం చూపాలని కోరుకుంటున్న పేద ప్రజలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం /ఎప్రిల్ .26 /అక్షరం న్యూస్;

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన పాత కొత్తగూడెం ఇప్పటి 12వ డివిజన్ లో గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కోట్ల రూపాయలు వెచ్చించి జీ ప్లస్ టు తరహాలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం 2019 లోనే పూర్తి అవ్వాల్సి ఉన్నా నేటికి అవి పూర్తి కాక పోవడంతో అవి కాస్త పిచ్చి మొక్కలు పెరిగి శిథిలావస్థకు చేరింది. అయినా పెదోడికి పంచె విషయం పట్టించుకొని అధికారులు, నాయకులు, డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం ఆశించిన స్థాయిలో వేగం అందుకొని కారణంగా అవి ఇప్పుడు ఖాళీగా దర్శనమివ్వడంతో , అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. ప్రభుత్వాలు పెదోడి సొంతింటి కలను





సాకారం చేసేందుకు ఇంత చిన్నచూపు ఎందుకు చేస్తున్నాయో ఎవరికి అంతుబట్టని విషయం. మరి కొత్తగూడెం నియోజకవర్గంలో పేదోడి పార్టీ అయిన సిపిఐ అధికారంలో ఉన్నా... పేదోడి ఇంటి కళ నెరవేరడంలో ఎందుకు జాప్యం జరుగుతోందో అని పలువురు వాపోతున్నారు. ఇప్పుడు పాత కొత్తగూడెం కూడా కార్పొరేషన్ పరిధిలో రావడం విశేషం , కార్పొరేషన్ పరిధిలో ఉన్నా డబుల్ బెడ్ రూం ఇళ్ల కు మోక్షం లభించేలా కనబడటం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పూర్తయిన ఇండ్లను లబ్ధిదారులకు అందించాల్సి ఉన్నా నాయకులు, ప్రభుత్వ ఉన్నత అధికారులు ఇంకా దేనికి తాత్సారం చూపుతున్నారో అంతుబట్టని ప్రశ్న. ఇండ్ల నిర్మాణాలు పూర్తి కాక ముందే పిల్లర్ల దశలోనే నిర్మానాలకు ప్రభుత్వ అధికారులు నిరుపేదలకు ఆశచూపి అప్లికేషన్ లు స్వీకరించి అనంతరం చుక్కలు చూపిస్తున్నారని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం కోసం నిధులు రాబట్టడంలో అధికారుల ఉదాసీనత ఎందుకో అర్థం కాని ప్రశ్న.

### వెన్నెల నగర్ లో 75 గజాల్లో నిర్మాణాలకు ఆది నుంచి అన్ని కష్టాలే ...

పాత కొత్తగూడెం లో నూతనంగా వెలిసిన వెన్నెల నగర్ కాలనీలో సుమారు 800 మంది నిరుపేదలకు 75 గజాల స్థలాన్ని కేటాయించి డబుల్ బెడ్ రూం ఇళ్ల ఇండ్ల నిర్మాణాల పథకం లో చేర్చడంతో ఇండ్ల నిర్మాణాలు చేపట్టేందుకు నిరుపేదలైన లబ్ధిదారులు అప్పో సోప్పో చేసి ఇంటి నిర్మాణాలకు తిప్పలు పడుతున్నారు. వెన్నెల నగర్ లో నిర్మాణాలు చేపట్టిన నిరుపేదలకు తాగునీరు, విద్యుత్ మరియు రోడ్ల సౌకర్యాలు లేక నరకయాతన అనుభవిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడ ఇళ్ళు నిర్మించాలంటే పేదోడు పెద్ద యుద్ధమే చేయాల్సి వస్తుంది. సిమెంట్ కలిపేందుకు నీళ్ల కావాలన్నా, గోడలకు నీళ్ల కొట్టాలన్నా నీటిని ట్యాంకుల ద్వారా నీరు కొనుగోలు చేయాల్సిందే, పిల్లర్లు, తదితర ఇనుప చువ్వలను కత్తిరించాలన్న చాలా దూరం వెళ్లాల్సిందే, ఇంటి నిర్మాణం ఏమో కానీ నీటి కొనుగోలు, ఇనుప చువ్వలను తరలించేందుకు ఆటో ఛార్జీలు తడిసి మోపెడువుతున్నాయని కాలని వాసులు వాపోతున్నారు. మౌలిక వసతుల కల్పన కోసం పలువురు దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన ఫలితం శూన్యం గానే మిగిలిపోయింది. కాలనీలో ఇళ్లు పూర్తయినా కరెంట్, నీటి కనెక్షన్లు లేకపోవడంతో లబ్ధిదారులు అవస్థలు అంతా ఇంతా కాదు. కనీస సౌకర్యాలు కల్పించడంలో స్థానిక నాయకుల, అధికారుల ఉదాసీనత లబ్ధిదారులకు కష్టాలు పెంచుతున్నాయి. గతంలో జరిగిన ఇళ్ల కేటాయింపులో లోపాలు, నాణ్యత లేని నిర్మాణాలు మరియు సకాలంలో వసతులు కల్పించకపోవడంపై పలువురు ప్రముకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక నైనా కొత్తగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు దృష్టి సారించి సరిపడా నిధులు కేటాయించి, అక్కడ నెలకొని ఉన్న ఇతరత్రా సమస్యలను పరిష్కరించి, నీరు పేదల ఇండ్ల నిర్మాణాలలో జరుగుతున్నా ఇబ్బందులు తొలగించి మరియు ఇప్పటికే పూర్తయిన ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని నియోజకవర్గ నీరూ పేద కోరుతున్నారు.

### ఇంటి యజమాని



ఇంటి నిర్మాణం చేపట్టి నాటి నుంచి అన్ని కష్టాలే, సిమెంట్ కలిపేందుకు నీళ్ల లేక, ట్యాంకర్ ద్వారా ట్రిప్ కు 1000రూ వెచ్చించి నీరు కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదు. రాత్రయితే ఒకటే ఒత్తిడి మా ఇంటి నిర్మాణానికి ఉపయోగించే వస్తువులు దొంగతనాలకు గురవుతున్నాయి. అధికారులు స్పందించి మా సమస్యను పరిష్కరించాలి.

### ఇంటి యజమాని



ఇక్కడ తాగేందుకు మంచి నీళ్ళు కూడా లేవు. ఎండలుమండుతున్న వేల ఇక్కడ పని చేసేందుకు కూలీలు కూడా రావడం లేదు. సకాలంలో బిల్లులు మంజూరైతే ఇంటి నిర్మాణం పూర్తి చేసుకునే అవకాశం ఉంది. బిల్లు వచ్చే వరకు నెలలు పడుతుంది. వడ్డీలకు తెచ్చి మేస్త్రి , కూలీలకు డబ్బులు కడుతున్నాం. ఇక్కడ ప్రధానంగా కరెంట్, నీటి ఎద్దడి విపరీతంగా ఉండడంతో ఇక్కడ ఇంకా ఎంతో మంది ఇండ్లు నిర్మించేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఎమ్మెల్యే దృష్టి సారించి మా సమస్య పరిష్కరించాలి.వెన్నెల నగర్ నిరుపేదల పడుతున్న ఇబ్బందులు అధికారులు స్పందించాలి



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana.
Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609